

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com


నిజామాబాద్

కామారెడ్డి

బుధవారం 22 అక్టోబర్ 2025 6 పేజీలు







# నిజామాబాద్‌లో ఎన్‌కౌంటర్

- రౌడీ షీటర్ రియాజ్ మృతి
- కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసు నిందితుడు
- ప్రజల ప్రాణాలు కాపాడే ప్రయత్నంలో ఎన్ కౌంటర్..
- రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసు నిందితుడు రియాజ్‌ను పోలీసులు ఎన్ కౌంటర్ చేశారు. నిజామాబాద్ జీజీహెచ్‌లో చికిత్సపొందుతున్న రియాజ్ ఏఆర్ కానిస్టేబుల్ నుంచి గన్ను లాక్కునే కాల్చేందుకు ప్రయత్నించగా.. పోలీసులు ఆసుపత్రి సిబ్బంది ప్రాణాలకు ప్రమాదం ఉన్నందున రియాజ్ ను కాల్చి చంపినట్లు ప్రకటించారు. రియాజ్ మృతిని తెలం గాణ డీజీపీ శివధర్ రెడ్డి ధృవీకరించారు. పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న రియాజ్ ఈనెల 17న తనను అదుపులోకి తీసుకున్న సీసీఎఫ్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి చంపేశాడు. హత్య తర్వాత పరారైన రియాజ్ కోసం పోలీసులు గాలించారు. నిందితుడిని పట్టిస్తే 50వేలు ఇస్తామంటూ (మిగతా 2లో)



# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

## - సంస్మరణ దినోత్సవంలో ఐ.జీ, కలెక్టర్, సీ.పీ
## - విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని మల్టీ జోస్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ (మిగతా 2లో)



తెలంగాణ సిటిజన్ సర్వేలో

# అందరూ పాల్గొనాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపు ఇచ్చారు. ఈనెల 25తో ముగియనున్న సర్వే తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల



25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in/telanganarisingఅనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే నేటి ఫలాలు. భావితరాలకు స్ఫూర్తి

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోలీసులను ఉద్దేశించి మాట్లాడారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాలను కొనసాగిద్దాం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అన్నారు.పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలిసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ .కామారెడ్డి జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 07 మంది పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రజల రక్షణ, భద్రత, శాంతి స్థాపన కోసంం అంకితభావంతో సేవలందించే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ" అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, దేశ అంతర్గత భద్రత,





ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మన జిల్లాలో ఏడుగురు పోలీసు సిబ్బంది అమరులయ్యారని వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి సంక్షేమానికి అన్ని విధాల సహాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "సమాజంలో శాంతి భద్రతల స్థాపన కోసం అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవి. వారు చూపిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగుతున్నారని" తెలిపారు. అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఆర్మీ జవానులు, పోలీసులు విధి నిర్వాహణలో ఎల్లప్పుడూ దేశ రక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1959 అక్టోబర్ 21న లడక్‌లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా దళాల దాడిలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన సందర్భాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది" అని చెప్పారు.ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అసాంఘిక శక్తులతో పోరాటంలో 191 మంది పోలీసు సిబ్బంది వీరమరణం పొందగా, తెలంగాణ రాష్ట్రం నుండి 5 మంది – అసిస్టెంట్ కమాండెంట్ బానోత్ జవహర్‌లాల్, కానిస్టేబుళ్లు టి. సందీప్, వడ్ల. శ్రీధర్, యం. పవన్ కళ్యాణ్ , బి. సైదులు – అమరులయ్యారని ఎస్పీ తెలిపారు.విధి నిర్వాహణలో ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నెరవేర్చడం, వారి కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేయడం, ఆర్థిక పరమైన ప్రయోజనాలు సమయానికి అందేలా చూడడం, మానసిక బలాన్ని అందించడం ఇవే పోలీస్ అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల స్మరణార్థం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ రోజు నుండి అక్టోబర్ 31 వరకు రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, ఫోటో , వీడియో పోటీలు నిర్వహించబడతాయని, అలాగే అమరవీరుల కుటుంబాలను స్వయంగా సందర్శించి వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి , కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, సిఐలు నరహరి, రామన్, సంతోష్ కుమార్, ఆర్ఐ కు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కరుణించని కరుణామయుడు ప్రాణాలు కోల్పోయిన అశోకుడు

**సూర్య వేల్పూర్**





వేల్పూరు మండల కేంద్రానికి చెందిన అశోక్ బండారి అలియాస్ ఆటో అబ్బాస్ బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హుటాహుటిన ఆయన నిజామాబాద్ హోప్ ఆస్పత్రి కి తరలించారు. గత రెండు రోజులుగా చికిత్స తీసుకుంటుండగా అశోక్ కుటుంబం ఆర్థికంగా నిరుపేద కావడంతో తమకున్న డబ్బులతో వైద్య పరీక్షలు చేయిస్తూ తోచిన వారు ఆర్థికంగా సహాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు. దీనికి మానవతా దృక్పథం ప్రతి ఒక్కరు అశోక్ ప్రాణాన్ని కాపాడడానికి ముందుకు వచ్చే తరుణంలో దేవుడు కరుణ లేకుండా ఆయన కుటుంబం లో దీపావళి వెలుగులు లేకుండా చీకట్లను అలుమటింపజేశాడు. ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్న అశోక్ కు ప్రణాంతకమైన బ్రెయిన్ స్ట్రోక్ రావడం చాలా బాధాకరమైన విషయం వైద్యానికి ఖర్చులు లేక ఉన్నంత లో అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీని ఫలితం లేకుండా పోయింది. అశోక్ కు భార్య గంగామణి ఇద్దరు కూతుళ్లు కొడుకు ఉన్నారు.అశోక్ మెగాస్టార్ చిరంజీవికి పెద్ద అభిమాని ఆయన వేల్పూర్ మండలంలో అందరికీ సుపరిచితుడుగా ఉండేవాడు. అందరిలో కలివిడిగా ఉన్న అశోక్ మరణం అందర్నీ తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసింది. ఏది ఏమైనా అశోకుని కాపాడుకోలేని మనం వారి కుటుంబ సభ్యులకు తోచినంత ఆర్థిక సహాయం చేసి అందరం వారి కుటుంబానికి అండగా ఉండాలని కోరుతున్నారు.

## పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రెంజల్**



మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ ను ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బీన్ హుందన్, జిల్లా గ్రంథాల యాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి పరామర్శించారు. మంగళవారం మండలంలోని సాటాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ ఇంటి వద్ద ఆయన ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో పరామర్శించారు. వీరి వెంట మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జావిద్, కాంగ్రెస్ నాయకులు లచ్చవార్ నితిన్, ఫుర్కాన్, ఉబేద్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పిలుపు
- ఈనెల 25 తో ముగియనున్న సర్వే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణా రాష్ట్ర భవిష్యత్తు రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సిటిజన్ సర్వేలో కేవలం తెలంగాణ నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి కూడా అన్ని వర్గాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేస్తున్నారని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభి ంచిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూ ల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

- ప్రమాదాలు జరిగే అవకాశం
- ఎస్ఐ

**సూర్య బోధన్**



రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి రైతులకు సూచించారు. రహదారిపై ధాన్యం కారణంగా వాహన ప్రమాదాలు జరిగి గతంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. మనిషి ప్రాణం విలువైందని, నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు వీధిన పడతాయని అన్నారు. రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని తక్షణమే తొలగించాలని రైతులకు ఎస్ఐ సూచించారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని గౌరీనాథ్ పంతులు ఇంటి సమీపంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం భక్తి వాతావరణంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం ద్వారా గ్రామానికి ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని, భక్తులు సహకరించాలని గౌరీనాథ్ శర్మ. కమ్మరి నాగరాజ్. కమ్మరి శ్రీనివాస్. బంధం ప్రవీణ్. కుమార్ కాసం శ్రీరామ్.నాయిని శ్రీనివాస్. జూకంటి రాజిరెడ్డి.మహేశ్వర నరసింహులు. భూషణం చారి.నరేష్ చారి. పొన్నభూషణం. పాల్గొన్నారు

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**సూర్య వేల్పూర్**



కొత్తపల్లి గ్రామంలోని పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేల్పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గాలికుంటు నివారణ టీకాల వల్ల పశువులలో మేలైన లాభాలు ఉంటాయని కావున ప్రతి పాడి రైతు పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేష్, జూనియర్స్ వెటర్నరీ ఆఫీసర్ గంగాధర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ దయానంద్, హాస్పిటల్ అసిస్టెంట్ వాజిద్, గోపాల్ మిత్ర పాల్గొన్నారు.

## వరి కోతలు రైతుల జాగ్రత్తలు

**సూర్య వేల్పూర్**



వరి కోతలు ప్రారంభమైనవేల రైతులు కోతల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారులు తెలియజేశారు .వరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత కోయవలనని తాలులేకుండా ఉంటుందన్నారు. కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ తప్పనిసరిగా ఆన్ చేసి ఉంచాలన్నారు. మిషన్ యొక్క ఆర్పిఎం 19 నుండి 20 వరకు పైగా ఉండాలి. గేర్ను ఏ టు నుంచి బి1 పెట్టి కోత కొనసాగించాలన్నారు. కోత సమయంలో మిషన్ వేగం స్థిరంగా ఉంచి వేగం ఎక్కువ తక్కువ లేకుండా ఉంచాలన్నారు. మిషన్ లోని క్లీనర్ మరియు సిప్ భాగాలు శుభ్రం చేయాలన్నారు. తేమగా ఎక్కువగా ఉన్నప్పుడు వరి కోయకుండా పొడిగా ఉన్నప్పుడే కోయాలని కోతానంతరం క్లీన్ చేసిన ధాన్యం నేరుగా బస్తాలు నింపి నేల మీద పడకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ జాగ్రత్తలు పాటించడం వల్ల ధాన్యంలో తాలు మట్టి పిల్లలు గడ్డి లేకుండా ఉత్తమ నాణ్యత గల ధాన్యం పొందవచ్చని వ్యవసాయ అధికారి తెలియజేశారు. కావున రైతులు గమనించి ఇట్టి జాగ్రత్తగా పాటించాలని సూచించారు.

## భక్తిశ్రద్ధలతో ధనలక్ష్మి పూజలు

- క్రెడా సభ్యుల దీపావళి సంబరాలు

**సూర్య కామారెడ్డి టౌన్**



దీపావళిని పురస్కరించుకొని సోమవారం రోజున క్రెడా సభ్యులు ఘనంగా లక్ష్మీ పూజలు చేసి ఆనందంతో ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు, క్రెడా ఆఫీసు ముందర టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అండ్ ఏజెంట్ అసోసియేషన్ (క్రెడా) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము ఇలాగే ఘనంగా అందరి మధ్యన దీపావళి సంబరాలు చేసుకుంటామని అధ్యక్షుడు నరస గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామచంద్రనాయక్ ఉపాధ్యక్షులు బంగారు దేవదాస్ , మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి సతీష్ బద్దం రాజు, మాజీ ఉపాధ్యక్షులు దేవసేన పటేల్ , సభ్యులు అనసూయ రెడ్డి,రాధా కిషన్ రెడ్డి రాజ్ కుమార్, దశరథ్ రెడ్డి కిరణ్, లచ్చిరెడ్డి, రవి ,శ్రీకాంత్, సంజీవరెడ్డి ఎల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పంతులు సతీష్ పాండే గారు అందరిని ఆశీర్వదించారు.

# డిసిసి పీఠపై వేణు "ని" నాదం మ్రోగేనా !

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుని ఎన్నికల్లో భాగంగా కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన బిసి నాయకుడు వేణు నినాదం మ్రోగేనా.అని ఆసక్తిగా.జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నారు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవీ కోసం ఎఐసిసి కర్ణాటక,శివాజీ నగర్ ఎంఎల్ఏ రిజ్వాన్ అర్షద్ ను పరీశీలకుడిగా నియమించి నిజామాబాద్ జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో బ్లాక్ లెవల్లో సమావేశాలు ఏర్పాటు చేసి,పార్టీ నాయకులు,కార్యకర్తల అభిప్రాయులను సేకరించారు.పిసిసి అద్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సొంత జిల్లా కావడంతో ఎంఎల్ఏ రిజ్వాన్ ఆర్షద్ ప్రతి అంశాన్ని కులంకశంగా పరిశీలిస్తున్నారు. డిసిసి పీఠం కోసం సుమారుగా 18 మంది దరఖాస్తు చేసుకున్నప్పడికి అందులో నలుగురి పేర్లు మాత్రమే వినిపిస్తున్నాయి.ముఖ్యంగా బాల్కొండ నియోకవర్గం కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన సీనియర్ నేత పిసిసి అధికార ప్రతినిధి బాస వేణు గోపాల్ యాదవ్ కు అన్ని నియోజక వర్గాల్లో ఎక్కువ మద్దతు లభించినట్లు తెలుస్తుంది.బాస వేణు గోపాల్ యాదవ్ బడుగు,బలహీన వర్గానికి చెందిన నాయకుడిగా మారుమూల ప్రాంతం నుండి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు.చిత్తశుద్ధి,క్రమ శిక్షణ,అంకిత భావంతో, మంచి సంకల్పణ భావంతో,రాష్ట్ర రాజకీయల్లో సముచిత స్థానం సాధించారు.విద్యార్థి దశలో ఉద్యమ నాయకుడిగా,న్యాయవాదిగా,సామాజిక ఉద్యమ నేతగా,తెలంగాణ ఉద్యమ కారుడిగా అన్ని రంగాలలో ముందుండి తనదైన శైలిలో పోరాటం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని



సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ కుమార్ రెడ్డి నాయకత్వంలో బాస వేణుగోపాల్ యాదవ్ పిసిసి సంయుక్త కార్యదర్శిగా పని చేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్ రెడ్డి సర్కారులో కూడా పిసిసి అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అనేక పార్టీ కార్యక్రమాలలో ఇంచార్జిగా వ్యవహరించి నిరూపించుకున్నారు.అందులో ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గంలో దళిత దండోరాప్రచార కమిటి ఇంచార్జిగా,భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఆలేరు నియోజక వర్గ ఇంచార్జిగా,ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జిగా మరియు ప్రస్తుత కామారెడ్డి జిల్లా పిసిసి పరిశీలకుడిగా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలందించారు.నిత్యం పార్టీ అధినాయకత్వానికి,జిల్లా మరియు నియోజక వర్గ నాయకులకు,కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ రాష్ట్ర నాయకుల మరియు కార్యకర్తల అభిమానాన్ని చూరగొంటున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బిసిల అభ్యున్నతి కోసం 42 శాతం రిజర్వేషనున్ ప్రకటించి,అసెంబ్లీలో ఆమోదించింది.సామాజిక సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువు చేసింది.ఈ నేపద్యంలో పిసిసి అధ్యకుడు మహేష్ కుమార్ గౌడ్ బిసి నేత కావడంతో తన సొంత జిల్లాలో బిసి నాయకుడికి డిసిసి పీఠం వరిస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఏఐసిసి ఆద్వర్యంలో డిసిసి పదవిపై నిర్వహించిన అభిప్రాయ సేకరణలో వీరి నలుగురు పేర్లను ఏఐసీసీ పరిశీలనకు పంపినట్లు తెలుస్తోంది.డిసిసి పీఠంపై మరో వైపు కాటిపల్లి నాగేష్ రెడ్డి,మార చంద్ర మోహన్ రెడ్డి,బాడ్సి శేఖర్ గౌడ్ లు గట్టి పోటీనిస్తూ,తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో డిసిసి అధ్యకుడిగా మానాల మోహన్ రెడ్డి పని చేయడంతో,ఈ సారి తప్పకుండా బిసి నేతకే డిసిసి పీఠం వరిస్తుందని,అందులో ముఖ్యంగా సిఎం రెవంత్ రెడ్డి,మంత్రి సీతక్క,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు అత్యంత సన్నిహితుడైన బాస వేణుగోపాల్ యాదవ్ నే బీసీసీ పీఠం వరిస్తుందని,జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నారు.దీంతో డిసిసి పీఠంపై వేణు నినాదం మ్రోగనుందని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ నెల ఆఖరులో డిసిసి పీఠం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే..కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి బిసి నాయకుడు బాస వేణుగోపాల్ యాదవ్ సరైన వ్యక్తి అని ఆయనకే డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని,జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ ప్రజా పాలనాలో అభివృద్ధి,సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీకి విధేయతతో ,క్రమశిక్షణతో,విశ్వసనీయతతో పని చేస్తున్నారాన్నారు.బాస వేణుగోపాల్ యాదవ్ కి డిసిసి అధ్యక్ష పదవి భాద్యాతలను అప్పగించాలని కోరుతున్నాం.

సుంకరి విజయ్ కుమార్గ్రామం ఉప్లూర్, మండలం కమ్మర్ పల్లి.

## కృష్ణయ్యను కలిసిన బీసీ చైర్మన్


**సూర్య ఇందూర్**



తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ను నిజామా బాద్ జిల్లా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పోతన్కర్ లక్ష్మీనారాయణ మంగళవారం కలిశారు. హైదరాబాద్ లోని నల్లకుం టలోగల జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయనను కలిసి, నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ పక్షాన సన్మానించడం జరిగింది. ఈ నెల 18న నిర్వహించిన తెలంగాణ బంద్ విజయవంతం విషయమై సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. భవిష్యత్తులో చేపట్టబోయే బీసీ ఉద్యమ కార్యాచరణను వివరించారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం కోసం జరుగుతున్న రిజర్వేషన్ల పోరాటంలో నిజామాబాద్ జిల్లా ముందంజలో ఉందని, అఖిలపక్ష పార్టీల, ప్రజా, బీసీ, కుల, ఎస్సీ, ఎస్టీ సంఘాల మద్దతుతో ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు బీసీ బంద్ లో పాల్గొన్నారని, రాష్టానికి మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. నిజామాబాద్ బీసీ జేఏసీ కార్యాచరణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కృష్ణయ్య, రాబోయే ఉద్యమ రోజుల్లో నిజామా బాద్ వస్తానని, అక్కడే నిరసనల్లో పాల్గొంటానని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో బీసీ జేఏసీ కార్యదర్శి సుభాష్ పద్మ, నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన హరి భూమయ్య (53) అనే వ్యక్తి మంగళవారం గ్రామ శివారులో వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా భూమయ్య ఆత్మహత్యకు గల వివరాలు తెలియాల్సి ఉంది. శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఐజీ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ పోలీస్ స్టేషన్ ను మల్టీ జోనల్ -1 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం సందర్శించడం జరిగింది.పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డు లను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు,సిబ్బంది వివరా లు,నిర్వహిస్తున్న పనితీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధిక ంగా జరుగుతున్నాయి, వాటిని ఏ విధంగా నియం త్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారు లతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు.బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసాకలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు.పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతం గా ఉంటూ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు.లా అండ్ ఆర్డర్ సమస్యలపై, పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐజీ వెంబడి నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పీ.సాయి చైతన్య,నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,స్థానిక ఎస్ఐలు రాజశేఖర్, మొగులయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటోనగర్లో అంబరాన్నింటిన దీపావళి సంబరాలు

**సూర్య కామారెడ్డి టౌన్**



పట్టణంలో సోమవారం రోజున ప్రధానా గంజిలో, గంజి మార్కెట్లో ,ప్రధాన కూడల్లోని షాపింగ్ మాల్ లో అదేవిధంగా ప్రత్యేకంగా కామారెడ్డి లోని ఆటోనగర్లో దీపావళి సంబరాలు ఎంతో భక్తిశ్రద్ధలతో లక్ష్మి పూజలు చేసి ఆటోనగర్ లోని యూనియన్ ఆధ్వర్యంలోని మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చాలా బ్రహ్మాండంగా దీపావళి పండుగ సంబరాలు చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ యూనియన్ సభ్యులు మరియు మెకానిక్ యూనియన్ సభ్యులు ఆటో మొబైల్ యూనియన్ సభ్యులు అదేవిధ ంగా టు వీలర్ యూనియన్ సభ్యులు అదేవిధంగా షోరూం మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీదేవి పూజలు ఘనంగా దీపావళి సంబరాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రతి గ్రామంలోని ప్రతి దుకాణాల వద్ద ప్రతి ఇంట్లోనూ వైభవంగా లక్ష్మీదేవి పూజలను నిర్వహించి ప్రతి ఒక్కరు తమ భక్తిని చాటుకున్నారు. ప్రతి ఒక్కరు పండుగ రోజు పొద్దున్నే లేచి మంగళ హారతులు స్వీకరించి పిండి పదార్థాలతో మిఠాయిలను ఏర్పాట్లు చేసుకుని పండగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ఆలయాలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదేవిధంగా పిల్లలు టపాసులు కాలుస్తూ తమ యొక్క సంబరాలను అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు.

## అయోడిన్ ఉన్న ఉప్పునుఉపయోగించాలి

**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఒక్కరూ అయోడిన్ కలిగిన ఉప్పును ఉపయోగించాలని, ఎం.ఎల్. హెచ్.పి ప్రశాంత్ సూచించారు. మంగళవారం మండలంలోని ఇసన్నపల్లి గ్రామంలో గ్రామస్తులకు ఉప్పుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోడిన్ కలిగిన ఉప్పు వల్ల ఆరోగ్య లాభాలను వివరించారు. ఇతర ఉప్పును ఉపయోగిస్తే కలిగే అనారోగ్య సమస్యలను గ్రామస్తులకు వివరించారు. ఉప్పు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## బీసీ బాలుర వసతి గృహంలో దీపావళి వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి వెల్ఫేర్ అధికారిని సునీత మాట్లాడుతూ దేశ సంప్రదాయ పండుగలను విద్యార్థులు ఘనంగా జరుపుకునేలా, దీపావళి రోజు పర్యావరణాన్ని రక్షించే విధంగా బాణసంచా కాకుండా, దీపాలతో ఉత్సవాలను నిర్వహించి, విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## బ్రిడ్జి పనులు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామ సమీపంలో మంగళవారం తాత్కాలిక బ్రిడ్జి పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ తెలిపారు.గత నెల రోజుల క్రితం కుర్షిన వర్షాల కారణంగా బ్రిడ్జి దెబ్బ తిని రాకపోకలకు ఇబ్బంది కలగడంతో కాంగ్రెస్ నాయకులు బ్రిడ్జి ప్రాంతంలో మొరం పోయించి తాత్కాలిక పనులను చేయించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నగేష్, బైరయ్య, సుప్పాల రాజు, ఐలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగయ్య,గ్రామ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ గ్రామ శివారులోని ఒక తోటలో ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు వారిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు.వారి వద్ద నుండి 18,750/ రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## 19 మంది జూదరుల అరెస్ట్

**సూర్య రెంజల్**

పేకాట ఆడుతున్న జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని దూపల్లి, కునేపల్లి, రెంజల్, పేపర్ మిల్ గ్రామాలలో దీపావళి సందర్భంగా బహిరంగంగా పేకాట ఆడుతున్న 19 మంది జూదరులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 16,710 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# పండుగ రోజు దారుణ హత్య

## - ఆభరణాల కోసం ప్రాణం తీశాడు

**సూర్య నసురుల్లాబాద్**

దీపావళి పండుగ ఆనందాన్ని ఓ కుటుంబంలో విషాదాన్ని మిగిల్చింది. ఆభరణాల కోసం ఓ వృద్ధురాలిని హత్య చేసిన ఘటన నసురుల్లాబాద్ మండ లంలోని అంకోల్ తండాలో చోటుచేసు కుంది.సోమవారం సాయంత్రం ఇంట్లో లక్ష్మీదేవి పూజ చేస్తుండగా ఓ వృద్ధు రాలిని అదే తండాకు చెందిన ఓవ్యక్తి హతమార్చాడు.స్థానికుల సమా చారం ప్రకారం గుగు లోత్ రాదిబాయి (65) తన నివాసంలో పండుగ పూజలు నిర్వహిస్తు ండగా, ఆభరణాలపై దృష్టి పెట్టిన మెగావత్ సవాయి సింగ్ అనే వ్యక్తి దారుణానికి ఒడిగట్టాడు.రాదిబాయి వద్ద ఉన్న సుమారు 60 తులాల వెండి ఆభరణా లు కాజేయాలనే



ఉద్దేశంతో ఇంట్లోకి చొరబడి, గొడ్డలితో దాడి చేశాడు. ఆపై చున్నీతో ఉరివేసి హత్య చేశాడు. శబ్దం విని పరుగున చేరుకున్న పొరుగువారు అడ్డుకునే ప్రయత్నం చేయ గా,వారిపైనా సవా యి సింగ్ దాడికి దిగినట్లు సమాచారం. గాయ పడినవారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న బాన్సువాడ రూరల్ సీఐ తిరుపతయ్య, నసురుల్లాబాద్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రర్లు, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. హంత కుడిని అదుపులోకి తీసుకునే చర్యలు వేగవంతం చేశారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాత్రంతా అధికారులు అక్కడే మకాం వేశారు. ఈ ఘటనతో అంకోల్ తండా ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.పండుగ రోజే ఇలాం టి దారుణం చోటు చేసుకోవ డంతో తండా ప్రజలు విషాదంలో మునిగిపోయారు. రాదిబాయి మరణం పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల రాంపూర్ గ్రామంలో సీఈఓ మహేష్ గౌడ్ స్థానిక రైతులతో కలిసి మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ. గ్రామంలో గల రైతులం సౌకర్యాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రతి ఒక్క రైతు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లం రమేష్, ప్రసన్నకుమార్, సుభాష్, నవీన్, పవన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

**సూర్య- బిక్కనూర్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడు తూ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు వివరించారు. షబ్బీర్ అలీని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు అంకం రాజు ఉన్నారు

## గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి

**సూర్య ఇందూర్**



సుద్దపల్లి గ్రామంలోని గ్రంథాల యం సందర్శించిన నిజామాబాద్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి ఈ సందర్భంగా చైర్మన్ కు గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయంలో సమస్యల గురించి తెలుపగానే వెంటనే రెండు కంప్యూటర్లు అదేవిధంగా 6 లైట్స్ సుమారు 30 వేల రూపాయలతో PVC కిటికీలు అందజేశారు..సుమారు 65 వేల రూపాయలతో టాయిలెట్స్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది.. చైర్మన్ అంత రెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సూచన మేరకు యొక్క సౌకర్యాలు మా గ్రంథాలయ సంస్థ ద్వారా విద్యార్థులకు అందజేస్తున్నామని తెలిపారు.విద్యార్థులు చదువు కొని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలని ఈ సందర్భంగా చైర్మన్ విద్యార్థి ని విద్యార్థులకు సూచిం చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు..ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రూపా సతీష్ రెడ్డి, వినోద్ రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాసుగంటి జనార్దన్ రెడ్డి కోమటి రామన్ బొల్లారం గణేష్, ఆరెపల్లి మోహన్ గ్రామ స్తులు దుంపటి భూమయ్య పావురాజ్ సుబ్బయ్య, సాంపల్లి మాజీ సర్పంచ్ నరసయ్య గ్రంథాలయంలో చదువుకుంటున్న యువకులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ పర్యటనను విజయవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో నేడు బుధవా రం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షట్కర్ ల పర్యట నను విజయవంతం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్ది రామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి షబ్బీర్ అలీ హాజరవుతున్నట్లు, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, సొసై టీ చైర్మన్ గంగాల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు అందే దయాకర్ రెడ్డి, దుంపల మోహన్ రెడ్డి,, మహిపాల్ రెడ్డి, మద్దూరి రవి తదితరులు ఉన్నారు

## ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నాయకులు తరలిరావాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ నూతన పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకు లు పెద్ద ఎత్తున తరలిరావాలని, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు బుధవారం ఆలయ ఆవరణలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్ లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, పార్టీ నాయకులు హాజరై ప్రమాణ స్వీకార కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, దుంపల మోహన్ రెడ్డి, మోహన్ గౌడ్ తదితరులు ఉన్నారు

## జిల్లా స్థాయి సైక్లింగ్ క్రీడాకారుల ఎంపికలు

**సూర్య ఇందూర్:**

తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ వారి యొక్క ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా సైకిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల లి23న జిల్లాస్థాయి ఎంపికలు నగరం లో సుభాష్ నగర్ SFS పాఠశాల మైదానంలోలి నిర్వహిస్తున్నట్లు సైకిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కాంత్ రావు తెలిపారు. ఈ ఎంపికలు అండర్ 14, అండర్ 16, అండర్ 18, పురుషులు మరియు మహిళలు వివిధ క్యాటగిరిలలో నిర్వహిస్తామని అన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు సొంత సైకిల్ తో బోనాఫైడ్ , ఆధార్ కార్డు తో రిపోర్ట్ చేయాలని అన్నారు. తదుపరి సమాచారం కోసం 9848230207 సంప్రదించాలని తెలిపారు.జిల్లాలో ఉన్న క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వరుణ దేవా కరుణించవయ్యా


**సూర్య వేల్పూర్**



మండలంలోని గ్రామాల్లో మళ్లీ అకాల వర్షాలు కురయడం వల్ల రైతులు బెంబేలు ఎత్తిపోతున్నారు.మొక్కజొన్న పంటకు తీవ్ర అంతరాయం కలగడా మే కాకుండా ప్రస్తుతం కొన్ని గ్రామాలలో వరి పంట కోత కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి సన్నద్ధమవుతున్న వేళ అకాల వర్షాల వల్ల తీవ్ర అంతరాయం కలుగుతు ంది. ప్రభుత్వం మొక్కజొన్న వరి పంట కొనుగోలు కొరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ నాణ్యమైన పంటను కొనుగోలు చేసే అవకాశం ఉన్నందున తడిసిన ధాన్యాన్ని కొనాలని రైతులు మొరపెట్టుకు ంటున్నారు. పండిన పంటను కొనడానికి దళారులు 1600 రూపాయలకే క్వింటాల్ను కొనడంతో రైతులు తీవ్ర నష్టాన్ని గురవుతున్నట్లుగా ఏర్పడుతు ంది. ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కజొన్న వరి పంటను తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతును ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వరుణ దేవా కరుణించవయ్య అంటూ ప్రజలు ఆ భగవంతుని ప్రార్థిస్తున్నప్పటికిని భగవంతుడికి కూడా రైతుపై కనికరం లేకుండా వ్యవహరిస్తున్నాడు అనేది ప్రకృతి పరంగా కనిపిస్తుంది. ఏది ఏమైనా మానవతా దృక్పథంతో ప్రభుత్వం పంట కొనుగోలును ముమ్మరం చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని జంగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బలుసుకుల పెద్ద నరసింహులు(50) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన కొమ్ము భాస్కర్ (38) అనే వ్యక్తి సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నిజామాబాదు వైపు వెళ్తున్న లారీ వెనుక నుండి ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గాయపడ్డ వారిని కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా నర్సింలు మార్గమధ్యలో మృతి చెందాడు. గాయపడ్డ భాస్కర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## కామారెడ్డిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి,**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు జిల్లా మార్క్?ఫెడ్ అధికారి మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జిల్లాలోని బాన్సువాడ మండలం హన్మాజీపేట, బిచ్కుంద మండలం పుల్కల్, పిట్లం మండల కేంద్రం, భిక్కనూరు మండలం అంతంపల్లి, బస్వాపూర్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.అలాగే మాచారెడ్డి మండలంలోని సోమార్ పేట, రాజంపేట మండలం రాజంపేట, ఆర్గొండ, కొండాపూర్, గాంధారి మండలంలోని ముథోలి, గాంధారి, సదాశివనగర్ మండలంలోని భూంపల్లి, దగ్గి, తాడ్వాయి మండలంలోని ఎర్రాపహాడ్, తాడ్వాయి, దేమికలాన్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు మొక్కజొన్న పంటను 14శాతం తేమ ఉండేలా ఎండబెట్టాలని సూచించారు. క్వింటాలు మొక్కజొన్నకు రూ.2,400 ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని చెప్పారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే నేటి ఫలాలు. భావితరాలకు స్ఫూర్తి

**- జిల్లా కలెక్టర్ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోలీసులను ఉద్దేశించి మాట్లాడారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాలను కొనసాగిద్దాం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అన్నారు.పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలసి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ .కామారెడ్డి జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 07 మంది పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ...పోలీసు అమరవీరుల త్యాగం భావితరాల కు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రజల రక్షణ, భద్రత, శాంతి స్థాపన కోసంం అంకితభావంతో సేవలం దించే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ" అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, దేశ అంతర్గత భద్రత,





ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తు న్నారని తెలిపారు. మన జిల్లాలో ఏడుగురు పోలీసు సిబ్బంది అమరులయ్యారని వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపా రు. అమరవీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి సంక్షేమానికి అన్ని విధాల సహాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "సమాజంలో శాంతి భద్రతల స్థాపన కోసం అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయ మైనవి. వారు చూపిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగుతున్నారని" తెలిపారు. అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఆర్మీ జవానులు, పోలీసులు విధి నిర్వాహణలో ఎల్లప్పుడూ దేశ రక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1959 అక్టోబర్ 21న లడక్‌లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా దళాల దాడిలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన సందర్భాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది" అని చెప్పారు.ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అసాంఘిక శక్తులతో పోరాటంలో 191 మంది పోలీసు సిబ్బంది వీరమరణం పొందగా, తెలంగాణ రాష్ట్రం నుండి 5 మంది - అసిస్టెంట్ కమాండెంట్ బానోత్ జవహర్‌లాల్, కానిస్టేబుళ్లు టి. సందీప్, వడ్ల. శ్రీధర్, యం. పవన్ కళ్యాణ్ , బి. సైదులు - అమరులయ్యార ని ఎస్పీ తెలిపారు.విధి నిర్వాహణలో ప్రాణత్యాగ ం చేసిన వీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నెరవేర్చడం, వారి కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేయడం, ఆర్థిక పరమైన ప్రయోజనాలు సమయానికి అందేలా చూడడం, మానసిక బలాన్ని అందించడం ఇవే పోలీస్ అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల స్మరణార్థం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ రోజు నుండి అక్టోబర్ 31 వరకు రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, ఫోటో , వీడి యో పోటీలు నిర్వహించబడతాయని, అలాగే అమరవీరుల కుటుంబాలను స్వయంగా సంద ర్శించి వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి , కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, సిఐలు నరహరి, రామన్, సంతోష్ కుమార్, ఆర్ఐ కు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కరుణించని కరుణామయుడు ప్రాణాలు కోల్పోయిన అశోకుడు

**సూర్య వేల్పూర్**





వేల్పూరు మండల కేంద్రానికి చెందిన అశోక్ బండారి అలియాస్ ఆటో అబ్బాస్ బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హుటాహుటిన ఆయన నిజామాబాద్ హోప్ ఆస్పత్రి కి తరలించారు. గత రెండు రోజులుగా చికిత్స తీసుకుంటు ండగా అశోక్ కుటుంబం ఆర్థికంగా నిరుపేద కావడంతో తమకున్న డబ్బులతో వైద్య పరీక్షలు చేయిస్తూ తోచిన వారు ఆర్థికంగా సహాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు. దీనికి మానవతా దృక్పథం ప్రతి ఒక్కరు అశోక్ ప్రాణాన్ని కాపాడడానికి ముందుకు వచ్చే తరుణంలో దేవుడు కరుణ లేకుండా ఆయన కుటుంబం లో దీపావళి వెలుగులు లేకుం డా చీకట్లను అలమటింపజేశాడు. ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగి స్తున్న అశోక్ కు ప్రణాంతకమైన బ్రెయిన్ స్ట్రోక్ రావడం చాలా బాధాకర మైన విషయం వైద్యానికి ఖర్చులు లేక ఉన్నంత లో అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీని ఫలితం లేకుండా పోయింది. అశోక్ కు భార్య గంగామణి ఇద్దరు కూతుళ్లు కొడుకు ఉన్నారు.అశోక్ మెగాస్టార్ చిరంజీవికి పెద్ద అభిమాని ఆయన వేల్పూర్ మండలంలో అందరికీ సుపరిచితుడుగా ఉండేవాడు. అందరిలో కలివిడిగా ఉన్న అశోక్ మరణం అందర్నీ తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసింది. ఏది ఏమైనా అశోకుని కాపాడుకోలేని మనం వారి కుటుంబ సభ్యులకు తోచినంత ఆర్థిక సహాయం చేసి అందరం వారి కుటుంబానికి అండగా ఉండాలని కోరుతున్నారు.

## పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రెంజల్**



మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ ను ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బీన్ హుందన్, జిల్లా గ్రంథాల యాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి పరామర్శించారు. మంగళవారం మండలంలోని సాటాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ ఇంటి వద్ద ఆయన ఇటీవల అనా రోగ్యానికి గురి కావడంతో పరామర్శించారు. వీరి వెంట మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ జావిద్, కాంగ్రెస్ నాయకులు లచ్చవార్ నితిన్, ఫుర్కాన్, ఉబేద్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పిలుపు**

**- ఈనెల 25 తో ముగియనున్న సర్వే**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



తెలంగాణా రాష్ట్ర భవిష్యత్తు రూప కల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సిటిజన్ సర్వేలో కేవలం తెలంగాణ నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి కూడా అన్ని వర్గాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేస్తున్నారని అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్స రాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిం ద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభి ంచిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబా టులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూ ల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

**- ప్రమాదాలు జరిగే అవకాశం**

**- ఎస్ఐ**

**సూర్య బోధన్**



రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి రైతులకు సూచించారు. రహదారిపై ధాన్యం కారణంగా వాహన ప్రమాదాలు జరిగి గతంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచ జే శారు. మనిషి ప్రాణం విలువైందని, నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు వీధిన పడతాయని అన్నారు. రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని తక్షణమే తొలగించాలని రైతులకు ఎస్ఐ సూచించారు.

## టిప్పర్ పట్టివేత

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని ముదక్ పల్లి మీదుగా అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న టిప్పర్ ను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. టిప్పర్ డ్రైవర్ మహేష్ సరైన అనుమతులు, డాక్యుమెంట్లు చూపకపోవడంతో వాహనాన్ని ఠాణా కు తరలించినట్లు పేర్కొన్నారు.

## మండలంలో పేకాట శిబిరాలపై దాడి.. నగదు స్వాధీనం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని కాచాపూర్, పెద్ద మల్లారెడ్డి, జంగంపల్లి గ్రామాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని సోమవారం అర్ధరాత్రి అక్రమంగా పేకాట ఆడుతున్న 16 మందిపై కేసులు నమోదు చేసి, వారి వద్ద నుండి 24 వేల 680 రూపాయల నగదు,10 మొబైల్ ఫోన్స్, 9 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## పేకాట స్థావరాలపై పోలీసు దాడులు...

**సూర్య- నవీపేట్**

దీపావళి పండుగ సందర్భంగా పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 9 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. పోలీస్ స్టేషన్ పరిధిలో గల యంచ, మద్దేపల్లి, మోకన్ పల్లి గ్రామాలలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన విశ్వాసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు పేకాట స్థావరాలపై సోమవారం రాత్రి దాడులు నిర్వహించి 9 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 12 వేల 8 వందల 40 రూపాయలు. 5 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది పేకాట రాయుళ్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రాష్ట్రస్థాయికబడ్డీలో పిట్లం కబడ్డీ టీం విజయం సాధించింది

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో రాష్ట్రస్థాయిలో జరిగినటువంటి కబడ్డీ టోర్నమెంట్లో రాష్ట్ర నలుమూలన నుండి వచ్చినటువంటి కబడ్డీ టీంలో ఫైనల్ లో పిట్లం ఫస్ట్ ప్రైస్ గాంధారి టీం 20000, సెకండ్ గాంధారిటీ 10000, థర్డ్ ప్రైస్ తాడువాయి టీం 5000 గెలుచుకున్నారు, ప్రతి సంవత్సరము ఈ.ఎన్ శ్రీనివాస్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని ప్రతి సంవత్సరం ఇలాగే యాక్టివ్గా కబడ్డీ ప్లేయర్స్ పాల్గొనాలని నిర్వాహకులు తెలియజేశారు. గెలిచిన పిట్లం టీంను అభినందించారు, ఆటలో ఎందరాడిన ఒక్కరే గెలుస్తారని గెలుపోటములు సహజమని ఈ సందర్భంగా తెలియజేశారు. గెలిచిన ఫస్ట్ సెకండ్ థర్డ్ టీమ్లకు కప్పులు అందజేశారు.



## గ్రూప్ వన్ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన రోజా భాయి

**- మట్టిలో మాణిక్యంలా మెరిసిన గిరిజన బిడ్డ**

**- సన్మానించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రాథోడ్**

**సూర్య నిజాంసాగర్**

మహమ్మద్ నగర్ మండలంలోని గిర్ని తండాకు చెందిన కడావత్ రోజా భాయి ఇటీవల వెలువడిన గ్రూప్ వన్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరచి డిఎస్పి ఉద్యోగం సాధించారు. మారుమూల గిరిజన తండాలో జన్మించిన రోజా భాయి మట్టిలో మాణిక్యంలా మెరిసింది. డిఎస్పి ఉద్యోగం సాధించిన కడావత్ రోజా భాయి కి ఆమె స్వగ్రామమైన గిర్ని తండాలో మహమ్మద్ నగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రాథోడ్, తాండా వాసులతో కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు కిషన్ రాథోడ్, కే. శత్రు, షేక్ గౌస్, కే చందర్, ఏం సుందర్, కే హరి సింగ్, కే సక్రు నాయక్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## వరి కోతలు రైతుల జాగ్రత్తలు

**సూర్య వేల్పూర్**

వరి కోతలు ప్రారంభమైనవేల రైతులు కోతల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారులు తెలియజేశారు .వరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత కోయవలనని తాలులేకుండా ఉంటుం దన్నారు. కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ తప్పనిసరిగా ఆన్ చేసి ఉంచాలన్నారు. మిషన్ యొక్క ఆర్పిఎం 19 నుండి 20 వరకు పైగా ఉండాలి. ే